నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

శుక్రవారం 29 డిసెంబర్ 2023 | HYDERABAD | పేజీలు : 8
FRIDAY, DECEMBER 29, 2023 | | PAGES




8

## ఏ నైట్ ఆఫ్ హానర్స్

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ శతాబ్ది వేడుకల ముగింపులో భాగంగా ఉర్రూతలూగించిన ప్రముఖ సంగీత దర్శకుడు, గాయకుడు శంకర్ మహదేవన్ సంగీత విభావరి



గురువారం ప్రజాపాలన కార్యక్రమంలో మహిళల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు

# మొదటి రోజు 1,98,009 దరఖాస్తులు

### ప్రజాపాలన దరఖాస్తులు విక్రయించొద్దు
### బయట అమ్మిన వారిపై చర్యలు తప్పవు
### జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్

సిటీబ్యూరో, డిసెంబర్ 28 (నమస్తే తెలంగాణ) : ప్రజాపాలనలో భాగంగా తొలిరోజు గురువారం జీహెచ్ఎంసీ పరిధిలోని 150 డివిజన్ల నుంచి లక్షా 98వేలకు పైగా దరఖాస్తులను స్వీకరించినట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ తెలిపారు. అభయహస్తం పథకం కింద 1,73,262, ఇతర దరఖాస్తులు 24,747లను స్వీకరించారు. కాగా మొదటి రోజు ప్రజాపాలన కార్యక్రమం ప్రశాంతంగా జరిగిందని, అభయహస్తం దరఖాస్తు కొరత లేదని, ఎట్టి పరిస్థితుల్లో దరఖాస్తులను బయట కొనుగోలు చేయవద్దని ఈ సందర్భంగా రొనాల్డ్ రాస్ తెలిపారు. బయట అమ్మిన వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

| జోన్ | స్వీకరించిన దరఖాస్తులు |
|---|---|
| చార్మినార్ | 43798 |
| ఖైరతాబాద్ | 28068 |
| కూకట్‌పల్లి | 39355 |
| ఎల్బీనగర్ | 31513 |
| సికింద్రాబాద్ | 31414 |
| శేరిలింగంపల్లి | 19828 |
| కంటోన్మెంట్ ఏరియా | 4033 |
| | 1,98,009 |



ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులను పరిశీలిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ విజయారెడ్డి తదితరులు

# ట్రై కమిషనరేట్‌లలో ₹ 5.20 కోట్లు వసూలు

### 5.29 లక్షల పెండింగ్ చలాన్లు క్లియర్
### మొరాయిస్తున్న ఈ చలాన్ వెబ్‌సైట్

సిటీబ్యూరో, డిసెంబర్ 28 (నమస్తే తెలంగాణ) : పెండింగ్ చలాన్ల క్లియరెన్స్‌కు ప్రభుత్వం భారీ డిస్కౌంట్‌ను ప్రకటించడంతో వాహనదారులు తమ జరిమానాలు చెల్లిస్తున్నారు. ట్రై పోలీస్ కమిషనరేట్ల పరిధిలో గురువారం ఉదయానికి 5.29 లక్షల పెండింగ్ చలాన్లు క్లియర్ కాగా వాటి నుంచి రూ. 5.20 కోట్లు ఆదాయం వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా 9.61 లక్షల చలాన్లు క్లియర్ కావడంతో రూ. 8.44 కోట్లు వసూలయ్యాయి. ట్రై పోలీస్ కమిషనరేట్లలోనే 60 శాతం వరకు క్లియర్ అయ్యాయి. కాగా ఈ చలాన్ వెబ్‌సైట్ సర్వర్లు మొరాయిస్తున్నాయి. వచ్చేవారం నెల మొదటి వారం కావడంతో ఈ రద్దీ మరింతగా పెరిగే అవకాశాలున్నాయి.

| కమిషనరేట్ | వసూలు | చలాన్లు |
|---|---|---|
| హైదరాబాద్ | రూ. 2.62 కోట్లు | 3,54,741 |
| సైబరాబాద్ | రూ. 1.82 కోట్లు | 1,82,000 |
| రాచకొండ | రూ.76.79 లక్షలు | 93,000 |



### థర్డ్ డిగ్రీ ప్రయోగించినందుకు
# ఇన్‌స్పెక్టర్‌పై వేటు

### రియల్ వివాదంలో తలదూర్చినందుకు మరొకరు..
### ఆర్జీఐ సీఐ రాపోలు శ్రీనివాస్, కేపీహెచ్‌బీ సీఐ వెంకట్ సస్పెన్షన్
### చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు
### సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాశ్ మహంతి

2

# ఉబర్ ట్రిప్స్‌లో మనం టాప్ 3




సిటీబ్యూరో, డిసెంబర్ 28 (నమస్తే తెలంగాణ) : దేశంలో అత్యధికంగా ఉబర్ ట్రిప్స్ వినియోగించుకున్న నగరాల జాబితాలో హైదరాబాద్ మూడో స్థానంలో ఉందని ఆ సంస్థ ప్రకటించింది. 'హౌ ఇండియా ఉబర్డ్-2023' రిపోర్ట్‌ను విడుదల చేసింది. దేశ వ్యాప్తంగా ఈ ఏడాదిలో మొత్తం 6.8 బిలియన్ల కిలో మీటర్ల రైడ్ పూర్తి చేసినట్టు పేర్కొన్నది. ఈ సమయంలో 64 మిలియన్ల కిలో మీటర్ల మేర ఎలక్ట్రిక్ వెహికల్ రైడ్స్ పూర్తి చేశామని తెలిపింది. అందులో భాగంగానే అత్యధికంగా ఉబర్ ట్రిప్స్ వచ్చిన నగరాల్లో ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్, ముంబై, పుణె, కోల్‌కత తదితర నగరాలున్నాయని వివరించింది. అధిక ట్రిప్స్ ప్రతీ రోజు సాయంత్రం 6 నుంచి 7 గంటల మధ్యనే ఉన్నాయని పేర్కొంది. వారంలో ప్రతీ శనివారం అత్యధికంగా రైడ్స్ బుక్ చేసినట్టు తెలిపింది. ఈ ఏడాదిలో అత్యధికంగా బుకింగ్ వచ్చిన నెలగా డిసెంబర్‌ను ప్రకటించింది.



# ఏడాదిలో వెయ్యి సర్జరీలు

### నిమ్స్‌లో మరో మైలురాయి

ఖైరతాబాద్, డిసెంబరన్ 28 : నిమ్స్ మరో మైలురాయిని అధిగమించింది. వాస్కులర్ సర్జరీ విభాగంలో వెయ్యి సర్జరీలు నిర్వహించి కొత్త రికార్డును నెలకొల్పారు వైద్యులు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ బీరప్ప వాస్కులర్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ సందీప్ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ, డీన్ లీజా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య బృందాన్ని అభినందిస్తున్న నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప